"మధురమైన పిల్లలూ - మేము ఈశ్వరీయ ఫ్యామిలీకి చెందినవారము, మేము మా గుప్తమైన దైవీ రాజధానిని స్థాపన చేస్తున్నాము అని ఈ ఆత్మిక నషాలోనే ఉండండి"

ప్రశ్న:- పిల్లల్లో ఏ అలవాటు పక్కాగా ఉన్నట్లయితే రోజంతా సంతోషము నిలిచి ఉంటుంది?

జవాబు:- ఒకవేళ ఉదయాన్నే లేచి విచార సాగర మంథనము చేసే అలవాటు ఉన్నట్లయితే రోజంతా అపారమైన సంతోషముంటుంది. తండ్రి శ్రీమతము ఏమిటంటే - పిల్లలూ, అమృతవేళ లేచి మీ తండ్రితో మధురాతి మధురమైన మాటలను మాట్లాడండి. ఆలోచించండి - ఇప్పుడు మేము ఏ ఫ్యామిలీకి చెందినవారము, మా కర్తవ్యమేమిటి? ఒకవేళ - ఇది మా ఈశ్వరీయ ఫ్యామిలీ అని, మేము మా కొత్త రాజధానిని స్థాపన చేస్తున్నామని బుద్ధిలో ఉన్నట్లయితే రోజంతా సంతోషము నిలిచి ఉంటుంది.

ధారణ కొరకు ముఖ్య సారము:-

1. ఏ దేహధారి స్మృతి రాకూడదు, దీని కోసం ఎవరినీ ప్రేమించకూడదు. దీని నుండి కూడా అతీతముగా వెళ్ళాలి. చాలా జాగ్రత్తగా ఉండాలి. మాయ వికల్పాలకు భయపడకూడదు, విజయులుగా అవ్వాలి.
2. ధ్యానము, సాక్షాత్కారాలలో మాయ చాలా ప్రవేశిస్తుంది. ఈ భూతము ప్రవేశించకుండా స్వయాన్ని రక్షించుకోవాలి. తండ్రికి తమ సత్యాతి-సత్యమైన సమాచారము ఇవ్వాలి.

వరదానము:- ప్రతి విషయములో సారాన్ని గ్రహించి ఆల్ రౌండ్‌గా తయారయ్యే సరళ పురుషార్థీ భవ

ఏ విషయాన్ని చూసినా, విన్నా, దాని సారాన్ని అర్థం చేసుకోండి మరియు ఏ మాట మాట్లాడినా, ఏ కర్మ చేసినా అందులో సారము నిండి ఉండాలి, అప్పుడు పురుషార్థము సరళమైపోతుంది. ఇటువంటి సరళ పురుషార్థులు అన్ని విషయాలలోనూ ఆల్ రౌండ్‌గా ఉంటారు. వారిలో ఎలాంటి లోపము కనిపించదు, ఏ విషయములోనూ ధైర్యము తగ్గదు. నేను ఇది చేయలేను- అనే మాటలు వారి నోటి నుండి వెలువడవు. ఇటువంటి సరళ పురుషార్థులు స్వయం కూడా సరళచిత్తులుగా ఉంటారు మరియు ఇతరులను కూడా సరళచిత్తులుగా తయారుచేస్తారు.

స్లోగన్:- సాధనాలను ఉపయోగిస్తూ, వాటి ప్రభావము నుండి అతీతముగా మరియు తండ్రికి ప్రియముగా అవ్వండి.

<u>అవ్యక్త ప్రేరణలు</u>

సదా అచంచలమైన, స్థిరమైన, ఏకరస స్థితిని అనుభవము చేయండి

ఏకరస స్థితిని తయారుచేసుకునేందుకు ఒక్కరిని తప్ప ఇంకేదీ చూస్తూ కూడా చూడకండి. ఇదేదైతే చూస్తున్నారో, ఈ వస్తువులేవీ ఉండవు. కావున ఏకరసంగా, స్థిరంగా ఎప్పుడు ఉండగలరంటే, ఎప్పుడైతే ఏ దృశ్యాన్ని చూస్తున్నా కానీ - ఎందుకు, ఏమిటి అన్నవి ఉత్పన్నమవ్వవో అప్పుడు, ఇవే వ్యర్థ సంకల్పాల అలజడికి కారణము. ఈ క్యూ సమాప్తము అయిన తర్వాతనే సంపూర్ణత వస్తుంది.

"మధురమైన పిల్లలూ - ఆత్మాభిమాని భవ, నడుస్తూ-తిరుగుతూ, లేస్తూ-కూర్చుంటూ ఈ అభ్యాసమునే చేస్తూ ఉన్నట్లయితే మీ ఉన్నతి ఎంతగానో జరుగుతూ ఉంటుంది"

ప్రశ్న:- తండ్రి యొక్క యథార్థ స్మృతి ఏ పిల్లల బుద్ధిలో ఉంటుంది?

జవాబు:- ఏ పిల్లలైతే తండ్రిని యథార్థముగా తెలుసుకున్నారో, వారి బుద్ధిలో యథార్థ స్మృతి ఉంటుంది. బిందువును ఎలా స్మృతి చేయాలి అని చాలా మంది పిల్లలు అడుగుతారు. భక్తిలోనైతే అఖండ జ్యోతిగా భావిస్తూ స్మృతి చేస్తూ వచ్చారు, ఇప్పుడు బిందువు అని అనేటప్పటికి తికమకపడతారు. అందుకే, మొట్టమొదటగా తండ్రి అఖండ జ్యోతి కాదు, వారు అతి సూక్ష్మ బిందువు అన్న నిశ్చయము ఉన్నట్లయితే యథార్థ స్మృతి ఉండగలదు.

ధారణ కొరకు ముఖ్య సారము:-

1. స్వదర్శన చక్రధారులుగా అయి 84 జన్మల చక్రాన్ని బుద్ధిలో తిప్పుతూ ఉండాలి. అనంతమైన తండ్రిని స్మృతి చేసి అనంతమైన వారసత్వాన్ని తీసుకోవాలి, పావనముగా అవ్వాలి.
2. ఏ వస్తువు పట్ల లోభము ఉండకూడదు. ఏది లభిస్తే, దానితో సంతోషముగా ఉండాలి. రొట్టె ముక్క తినాలి, తండ్రి స్మృతిలో ఉండాలి.

వరదానము:- సర్వుల హృదయాలలోని రహస్యాలను తెలుసుకుని సర్వులను రాజీ చేసే సదా విజయీ భవ

విజయులుగా అయ్యేందుకు ప్రతి ఒక్కరి హృదయములోని రహస్యాలను తెలుసుకోవాలి. ఎవరి నోటి నుండైనా వెలువడే శబ్దము ద్వారా వారి హృదయములోని రహస్యాలను తెలుసుకుంటే విజయులుగా అవ్వగలరు. కానీ హృదయములోని రహస్యాలను తెలుసుకునేందుకు అంతర్ముఖత కావాలి. ఎంతగా అంతర్ముఖులుగా ఉంటారో, అంతగా ప్రతి ఒక్కరి హృదయములోని రహస్యాలను తెలుసుకుని, వారిని రాజీ చేయగలరు. రాజీ చేయగలిగేవారే విజయులుగా అవుతారు.

స్లోగన్:- వైరాగ్యమనేది ఎటువంటి యోగ్యమైన ధరణి అంటే, దానిలో ఏ ఫలము వేసినా, అది తప్పకుండా ఫలిస్తుంది.

<u>అవ్యక్త ప్రేరణలు</u>

సదా అచంచలమైన, స్థిరమైన, ఏకరస స్థితిని అనుభవము చేయండి

సదా ఉల్లాస-ఉత్సాహాలలో ఏకరసముగా ఉండేందుకు ఎవరు సంబంధములోకి వచ్చినా - స్టూడెంట్ అయినా, సహచరులైనా, అందరినీ సంతుష్టపరిచే ఉత్సుకత ఉండాలి. ఎవరిని చూసినా వారి నుండి ప్రతి సమయము గుణాలను తీసుకుంటూ ఉండండి. అందరిలోని గుణాల బలం లభించటము ద్వారా సదాకాలం కొరకు ఉత్సాహంగా, ఏకరసంగా ఉంటారు. గుణగ్రాహకులుగా అవ్వండి. అవగుణాలను చూస్తూ కూడా చూడకండి.

"మధురమైన పిల్లలూ - మీరు స్వయాన్ని ప్రశ్నించుకోండి, నేను ఎంత సమయము తండ్రి స్మృతిలో ఉంటున్నాను, దేహీ-అభిమానీ స్థితి ఎంత సమయము ఉంటుంది?"

ప్రశ్న:- తండ్రి యొక్క ఏ డైరెక్షన్‌ను భాగ్యశాలీ పిల్లలు మాత్రమే పాలన చేస్తారు?

జవాబు:- తండ్రి డైరెక్షన్ ఏమిటంటే- మధురమైన పిల్లలూ, ఆత్మాభిమానీ భవ. ఆత్మలైన మీరంతా మేల్ (పురుష్), ఫీమేల్ (స్త్రీ) కాదు. ఆత్మలైన మీలోనే మొత్తము పాత్ర అంతా నిండి ఉంది. మేము దేహీ-అభిమానులుగా ఎలా ఉండాలి అన్న కృషిని మరియు అభ్యాసమునే ఇప్పుడు చేయండి. ఇదే ఉన్నతమైన గమ్యము.

పాట:- భాగ్యాన్ని మేలుకొలుపుకుని వచ్చాను...

ధారణ కొరకు ముఖ్య సారము:-

1. జ్ఞానాన్ని మంచి రీతిలో ధారణ చేసి దేహీ-అభిమానులుగా అవ్వాలి. ఇదే కృషి. ఇదే ఉన్నతమైన గమ్యము. ఈ కృషితో ఆత్మను సతోప్రధానముగా తయారుచేసుకోవాలి.
2. జిన్ను భూతములా అయి స్మృతియాత్ర చేయాలి. మాయ ఎన్ని విఘ్నాలను కలిగించినా కానీ నోటిలో నానెము వేసుకోవాలి. మాయతో విసిగిపోకూడదు. ఒక్కరి స్మృతిలో ఉంటూ తుఫానులను తొలగించుకోవాలి.

వరదానము:- సాధనాలను ఉపయోగిస్తూ సాధనను తమ ఆధారముగా చేసుకునే సిద్ధి స్వరూప భవ

పాత ప్రపంచములోని ఏ ఆకర్షణీయ దృశ్యాన్ని చూసినా, అల్పకాలిక సుఖాన్ని ఇచ్చే సాధనాలను ఉపయోగించినా లేక చూసినా, ఆ సాధనాలకు వశీభూతులైపోతారు. సాధనాల ఆధారముగా చేసే సాధన ఎలా ఉంటుందంటే, ఇసుక పునాదిపై బిల్డింగ్ నిలబడినట్లుగా ఉంటుంది, అందుకే ఏ వినాశీ సాధనము ఆధారముగానైనా అవినాశీ సాధన ఉండకూడదు. సాధనాలు నిమిత్తమాత్రము మరియు సాధన అనేది నిర్మాణానికి ఆధారము, అందుకే సాధనకు మహత్వము ఇచ్చినట్లయితే సాధన సిద్ధిని ప్రాప్తి చేయిస్తుంది.

స్లోగన్:- ఏ బలహీనత యొక్క అంశము ఉన్నా వంశము ఉత్పన్నమవుతుంది మరియు పరవశులుగా చేస్తుంది.

అవ్యక్త ప్రేరణలు

సదా అచంచలమైన, స్థిరమైన, ఏకరస స్థితిని అనుభవము చేయండి

బుద్ధిని ఒకే చోట నిలిపి ఉంచేందుకు ఏ యుక్తి అయితే లభించిందో, దానిని గుర్తుంచుకోండి, దానిని కదలనివ్వకండి. దేహము మరియు దేహపు ప్రపంచము నుండి అతీతులుగా అయ్యి మనసు-బుద్ధి అనే విమానము ద్వారా సెకండ్‌లో ఆకారీ మరియు నిరాకారీ స్థితులను అనుభవము చేయండి. బుద్ధిని కదలనివ్వకండి లేదంటే యుద్ధములో చాలా సమయము వ్యర్థమైపోతుంది. ఏ విధముగా తపస్వీలు సదా ఆసనముపై కూర్చుని ఉంటారో, అదే విధముగా మీ ఏకరస స్థితి అనే ఆసనముపై విరాజమానమై ఉండండి, అప్పుడు భవిష్య సింహాసనము లభిస్తుంది.

21-05-26 ప్రాతఃమురళి ఓంశాంతి "బాప్‌దాదా" మధువనం

"మధురమైన పిల్లలూ - శ్రీమతంపై నడుస్తూ అందరికీ సుఖాన్ని ఇవ్వండి, ఆసురీ మతంపై దుఃఖాన్ని ఇస్తూ వచ్చారు, ఇప్పుడు సుఖము ఇవ్వండి, సుఖము తీసుకోండి"

ప్రశ్నః- బుద్ధివంతులైన పిల్లలు ఏ రహస్యాన్ని అర్థం చేసుకున్న కారణంగా ఉన్నత పదవిని పొందే పురుషార్థం చేస్తారు?

జవాబు:- ఇది సుఖ-దుఃఖాల ఆట, గెలుపు-ఓటముల ఆట అని వారు అర్థం చేసుకుంటారు. ఇప్పుడు అర్ధకల్పము సుఖపు ఆట నడవనున్నది. అక్కడ ఏ రకమైన దుఃఖము ఉండదు. ఇప్పుడు కొత్త రాజధాని రానున్నది, దాని కోసం తండ్రి తమ పరంధామాన్ని వదిలి పిల్లలైన మనల్ని చదివించేందుకు వచ్చారు, ఇప్పుడు పురుషార్థం చేసి ఉన్నత పదవిని పొందాల్సిందే.

పాట:- ప్రపంచము మారినా మేము మారము...

ధారణ కొరకు ముఖ్య సారము:-

1. శివబాబాకు వికారాల దానమును ఇచ్చి, మళ్ళీ ఎప్పుడూ తిరిగి తీసుకోకూడదు. దేహాభిమానమనే భూతం నుండి రక్షించుకోవాలి. ఈ భూతం ద్వారా అన్ని భూతాలు వచ్చేస్తాయి, అందుకే ఆత్మాభిమానులుగా అయ్యే అభ్యాసం చేయాలి.
2. ధ్యానము, సాక్షాత్కారాల ఆశను పెట్టుకోకూడదు. లక్ష్యము-ఉద్దేశ్యాన్ని ఎదురుగా పెట్టుకుని పురుషార్థము చేయాలి. శ్రీమతంపై అందరికీ సుఖాన్ని ఇవ్వాలి.

వరదానము:- చేయించేవారి స్మృతితో సేవలో సదా నిర్మాణ కార్యము చేసే కర్మయోగీ భవ

ఏ కర్మనైనా కర్మయోగీ స్థితిలోకి పరివర్తన చేయండి, కేవలం కర్మలు చేసేవారిగా కాదు, కర్మయోగులు. కర్మ అనగా వ్యవహారము మరియు యోగము అనగా పరమార్థము, రెండింటి బ్యాలెన్స్ ఉండాలి. శరీర నిర్వహణ వెనుక ఆత్మ నిర్వహణను మర్చిపోకూడదు. ఏ కర్మ చేసినా అది ఈశ్వరీయ సేవార్థము ఉండాలి. దీని కొరకు సేవలలో - నేను నిమిత్తము అనే మంత్రాన్ని మరియు చేసేవాడను అన్న స్మృతి యొక్క సంకల్పము సదా గుర్తుండాలి. చేయించేవారిని మర్చిపోకూడదు, అప్పుడు సేవలలో నిర్మాణమే నిర్మాణము చేస్తూ ఉంటారు.

స్లోగన్:- సేవ మరియు సంబంధ-సంపర్కాలలో విఘ్నాలు కలగడానికి కారణము - పాత సంస్కారాలు, ఆ సంస్కారాల పట్ల వైరాగ్యం కలిగి ఉండాలి.

అవ్యక్త ప్రేరణలు

సదా అచంచలమైన, స్థిరమైన, ఏకరస స్థితిని అనుభవము చేయండి

అన్నింటికన్నా శ్రేష్ఠ సింహాసనము బాప్‌దాదా హృదయ సింహాసనాధికారులుగా అవ్వడము. కానీ ఈ సింహాసనంపై కూర్చునే ముందు అచంచలమైన, స్థిరమైన, ఏకరస స్థితి అనే సింహాసనము కావాలి. ఎప్పుడైతే అకాల సింహాసనాధికారులుగా అయ్యే అభ్యాసము ఉంటుందో అప్పుడే ఏకరస స్థితి అనే సింహాసనముపై స్థితులవ్వగలరు. ఆ తపస్వీలు ఎలా అయితే సదా ఆసనంపై కూర్చుని ఉంటారో, అలా మీరు మీ ఏకరస ఆత్మ యొక్క స్థితి అనే ఆసనంపై విరాజమానమై ఉండండి. ఈ ఆసనాన్ని వదలకండి, అప్పుడు సింహాసనము లభిస్తుంది.

22-05-26 ప్రాతఃమురళి ఓంశాంతి "బాప్‌దాదా" మధువనం

"మధురమైన పిల్లలూ - దానము ఇంటి నుండే ప్రారంభమవుతుంది అనగా దేవీ-దేవతా ధర్మానికి చెందినవారు ఎవరైతే ఉన్నారో, శివుడు మరియు దేవతల పూజారులు ఎవరైతే ఉన్నారో, వారికి మొట్టమొదట జ్ఞానాన్ని ఇవ్వండి"

ప్రశ్న:- తండ్రి యొక్క ఏ కర్తవ్యము మనుష్యులెవరూ చేయలేరు మరియు ఎందుకు?

జవాబు:- మొత్తం విశ్వంలో శాంతిని స్థాపన చేసే కర్తవ్యము ఒక్క తండ్రిదే. మనుష్యులు, విశ్వములో శాంతిని స్థాపన చేయలేరు ఎందుకంటే అందరూ వికారులుగా ఉన్నారు. ఎప్పుడైతే తండ్రిని తెలుసుకుంటారో మరియు పవిత్రంగా అవుతారో అప్పుడు శాంతి స్థాపన జరుగుతుంది. తండ్రిని తెలుసుకోని కారణంగా అనాథలుగా అయిపోయారు.

పాట:- నీ దారిలోనే మరణించాలి...

ధారణ కొరకు ముఖ్య సారము:-

1. ఒక్క తండ్రి పట్ల సత్యమైన ప్రీతిని పెట్టుకుని సత్యాతి–సత్యమైన పాండవులుగా అవ్వాలి. మృత్యువు ఎదురుగా నిలబడి ఉంది అందుకే పవిత్రంగా అయి పవిత్ర ప్రపంచానికి యజమానులుగా అవ్వాలి.
2. కామము మహాశత్రువు, ఇది ఆదిమధ్యాంతాలు దుఃఖాన్ని ఇస్తుంది, దానిపై విజయాన్ని ప్రాప్తి చేసుకొని పావనంగా అవ్వాలి, స్మృతితో వికారాల మాలిన్యాన్ని తొలగించుకొని ఆత్మను బంగారు యుగానికి చెందినదిగా తయారుచేసుకోవాలి.

వరదానము:- మరజీవా జన్మ యొక్క స్మృతి ద్వారా కర్మ బంధనాలను సంబంధంలోకి పరివర్తన చేసే పరోపకారి భవ

ఇప్పుడిది మరజీవా జన్మ కావున లౌకిక కర్మ బంధనాల సంబంధాలు ఏవైతే ఉన్నాయో, అవి శ్రీమతం ఆధారంగా సేవా సంబంధాలకు ఆధారము. అది కర్మ బంధనము కాదు సేవా సంబంధము. సేవా సంబంధంలో వెరైటీ ఆత్మలకు సంబంధించిన జ్ఞానాన్ని ధారణ చేస్తూ నడుచుకున్నట్లయితే బంధనంలో విసుగు చెందరు. కానీ అతి పాపాత్మ, అపకారీ ఆత్మ పట్ల కూడా అయిష్టము మరియు ద్వేషానికి బదులుగా దయార్ద్రహృదయులుగా అయి దయా భావన పెడుతూ, సేవా సంబంధంగా భావిస్తూ సేవ చేసినట్లయితే ప్రసిద్ధి చెందిన విశ్వ కళ్యాణులుగా మరియు పరోపకారులుగా మహిమ చేయబడతారు.

స్లోగన్:- సమయము లేక పరిస్థితి అనుసారంగా వైరాగ్యము కలిగితే, అది కూడా అల్పకాలిక వైరాగ్యమే, సదాకాలపు వైరాగులుగా అవ్వండి.

<u>అవ్యక్త ప్రేరణలు</u>

సదా అచంచలమైన, స్థిరమైన, ఏకరస స్థితిని అనుభవము చేయండి

ఏ విధమైన విఘ్నము లేక సమస్య లేక మాయ దాడి జరిగినా కానీ, అది దాడి కాదు, ఆట వలె అనుభవమవ్వాలి. ఆటగా భావించటం వలన సంతోషంగా దాటివేస్తారు మరియు అవస్థ ఏకరసంగా ఉంటుంది. కానీ ఒకవేళ దానిని దాడిగా భావించినట్లయితే భయపడతారు మరియు అలజడిలోకి కూడా వస్తారు. మాయ పని రావటము మరియు మీ పని విజయులుగా అవ్వటము.

"మధురమైన పిల్లలూ - రావణుడు మిమ్మల్ని చాలా పీడించాడు, ఇప్పుడు భక్తులైన మీ రక్షకుడు, భగవంతుడు మీ దుఃఖాన్ని దూరము చేయడానికి వచ్చారు"

ప్రశ్న:- సుపుత్రులైన పిల్లల ముఖ్యమైన రెండు గుర్తులను వినిపించండి?

జవాబు:- సుపుత్రులైన పిల్లలు సదా తల్లిదండ్రులను ఫాలో చేసి సింహాసనాధికారులుగా అవుతారు. పురుషార్థంలో పూర్తిగా తత్పరులై ఉంటారు. 2. వారు తండ్రి పట్ల సత్యమైన హృదయము కలిగి ఉంటారు. సత్యమైన హృదయము కలవారు సదా శ్రీమతంపై నడుస్తారు. ఒకవేళ లోలోపల సత్యత లేకపోతే స్మృతిలో ఉండలేరు.

పాట:- భోళానాథుని కన్నా అతీతమైనవారు...

ధారణ కొరకు ముఖ్య సారము:-

1. ఆత్మలో తమోప్రధానతతో కూడిన సంస్కారాలు ఏవైతే ఉన్నాయో, వాటిని స్మృతి బలంతో పరివర్తన చేయాలి. సతోప్రధానంగా అవ్వాలి.
2. తండ్రి నుండి రాజ్యాధికారము యొక్క వారసత్వాన్ని తీసుకునేందుకు సదా సుపుత్రులైన పిల్లలుగా అయి శ్రీమతంపై నడవాలి. సత్యమైన తండ్రితో సత్యంగా ఉండాలి. తల్లిదండ్రులను పూర్తిగా ఫాలో చేయాలి. జ్ఞాన రత్నాలను దానము చేస్తూ ఉండాలి.

వరదానము:- తమ పరివర్తన ద్వారా నిరంతరం విజయం యొక్క అనుభూతిని చేసే సత్యమైన సేవాధారీ భవ

ఏ విధంగా నిరంతర యోగులుగా అయ్యారో, అదే విధంగా నిరంతర విజయులుగా అవ్వండి, అప్పుడు సత్యమైన సేవాధారులుగా అవుతారు ఎందుకంటే విజయీ ఆత్మ, ఎప్పుడైతే ప్రతి సంకల్పంలో, ప్రతి అడుగులో విజయాన్ని అనుభవం చేస్తుందో, అప్పుడు వారి పరివర్తనను చూసి అనేకాత్మల సేవ స్వతహాగానే జరుగుతుంది. వారి నయనాలు ఆత్మికతను అనుభవం చేయిస్తాయి, వారి నడవడిక తండ్రి చరిత్రను సాక్షాత్కారము చేయిస్తుంది, వారి మస్తకం నుండి మస్తకమణి యొక్క సాక్షాత్కారము జరుగుతుంది. ఈ విధంగా తమ అవ్యక్త ముఖము ద్వారా సేవ చేసే విశేష ఆత్మనే సత్యమైన సేవాధారి అని అంటారు.

స్లోగన్:- విశేషతలు మరియు గుణాలు, దాత ఇచ్చినటువంటి ప్రసాదము కావున దాతను చూడండి, వ్యక్తిని కాదు.

<u>అవ్యక్త ప్రేరణలు</u>

సదా అచంచలమైన, స్థిరమైన, ఏకరస స్థితిని అనుభవము చేయండి

ఆత్మిక స్థితి యొక్క అభ్యాసము ద్వారా వాయుమండలాన్ని ఆత్మికంగా తయారుచేసుకున్నట్లయితే ఇతర విషయాలన్నీ స్వతహాగా బాగైపోతాయి, అందరూ ఏకమతంగా మరియు ఏకరసంగా అయిపోతారు, అప్పుడిక మాయ కూడా రాదు ఎందుకంటే వాయుమండలము శక్తిశాలిగా ఉంటుంది. వాయుమండలాన్ని శక్తిశాలిగా చేసేందుకు స్మృతి యొక్క ప్రోగ్రామును పెట్టండి మరియు పరస్పరములో ఉన్నతి కొరకు ఆత్మిక సంభాషణకు సంబంధించిన క్లాసులను పెట్టుకోండి, స్నేహ మిలనాన్ని జరుపుకోండి, ధారణా క్లాసులను పెట్టినట్లయితే సఫలత లభిస్తుంది.

24-05-26 ప్రాతఃమురళి ఓంశాంతి "అవ్యక్తబాప్‌దాదా" రివైజ్-28-02-2010 మధువనం

"దేహ భానము యొక్క 'నేను-నేను' యొక్క హోలీని కాల్చివేసి పరమాత్మ సాంగత్యమనే రంగుల హోలీని జరుపుకోండి"

- ఈ రోజు హోలియెస్ట్ బాబా తమ హోలీ పిల్లలతో హోలీని జరుపుకోవడానికి వచ్చారు.
- హోలీలో ముందుగా కాలుస్తారు, ఆ తర్వాత జరుపుకుంటారు. మీరు కూడా సంగమంలో ఇప్పుడు తమ పాత సంస్కార-స్వభావాలను యోగాగ్నిలో కాలుస్తారు. మీరు హోలీగా అవుతారు, వారు హోలీని జరుపుకుంటారు. హోలీ అనగా ఏదైతే గతించిపోయిందో అది హో లీ (గడిచిపోయింది). గడిచిపోయిందేదో గడిచిపోయింది.
- బాప్‌దాదా ఇప్పటి నుండి, ఇప్పటి నుండే పిల్లలు ప్రతి ఒక్కరినీ సదా వికసించి ఉన్న గులాబి పుష్పాల వలె చూడాలని కోరుకుంటున్నారు. భాగ్యశాలిగా, సంతోషముగా చూడాలని కోరుకుంటున్నారు. విషయాలు వస్తాయి కానీ తమ లక్ష్యాన్ని లక్షణాలలోకి తీసుకురావాలి. భయపడకండి.
- బాప్‌దాదా ఏమి చూసారంటే – ఒత్తిడిలోకి రావడానికి కారణము దేహాభిమానపు 'నేను' అన్న పదము. దేహభానపు 'నేను' అన్న పదము అభిమానంతో కూడినది కూడా ఉంటుంది, అవమానంతో కూడినది కూడా ఉంటుంది మరియు నిరాశతో కూడిన నేను-నేను కూడా కింద పడేస్తుంది. మరి ఈ రోజు క్రోధాన్ని జయించే విషయంలో ముందుకు వెళ్ళేందుకు దేహాభిమానపు 'నేను' అన్నదానిని యోగాగ్నిలో కాల్చివేయండి. అనేక రకాల నేను-నేను అన్నవాటిని కాల్చివేయండి మరియు నేను ఆత్మను, ఈ 'నేను' అన్న పదాన్ని పక్కా చేసుకోండి.

వరదానము:- సదా ఆజ్ఞ అనే తిలకాన్ని ధారణ చేసి ఫస్ట్ ప్రైజ్ తీసుకునే ఆజ్ఞాకారీ భవ

ఏ పిల్లల మస్తకంపై ఆజ్ఞాకారీ అనే స్మృతి యొక్క తిలకము దిద్దబడి ఉందో, ఒక్క సంకల్పము కూడా ఆజ్ఞ లేకుండా చేయరో వారికి ఫస్ట్ ప్రైజ్ లభిస్తుంది. ఏ విధంగా సీతకు గీత లోపల కూర్చోవాలి అనే ఆజ్ఞ లభించిందో, అదే విధంగా ప్రతి అడుగు వేస్తూ, ప్రతి సంకల్పము చేస్తూ తండ్రి ఆజ్ఞ అనే గీత లోపల ఉన్నట్లయితే సదా సురక్షితంగా ఉంటారు. ఏ రకమైన రావణుడి సంస్కారాలు దాడి చేయవు మరియు సమయము కూడా వ్యర్థంగా పోదు.

స్లోగన్:- ఎవరి పట్లనైనా మోహము ఉన్నట్లయితే ఆ మోహము పురుషార్థంలో నిర్లక్ష్యులుగా తప్పకుండా చేస్తుంది.

<u>అవ్యక్త ప్రేరణలు</u>

సదా అచంచలమైన, స్థిరమైన, ఏకరస స్థితిని అనుభవము చేయండి

సదా ఒక్కరి స్మృతిలో ఉంటూ ఏకరస అవస్థను తయారుచేసుకున్నట్లయితే వన్-వన్ మరియు వన్‌లోకి వస్తారు. బయట ఉన్నప్పటికీ ఈ పాఠాన్ని పక్కా చేసుకోండి – "సీ ఫాదర్, ఫాలో ఫాదర్ (తండ్రినే చూడండి, తండ్రినే అనుసరించండి)", అప్పుడిక ఏ పరిస్థితిలోనూ కిందా-మీదా అవ్వరు, బ్రహ్మాబాబా ఎదురుగా ఎన్ని విషయాలు వచ్చినా కానీ విషయాలను చూడకుండా ఒక్క బాబానే చూసారు, అందుకే నంబరు వన్‌గా అయ్యారు, కావున ఫాలో ఫాదర్ చేయండి.